
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 234 | గురువారం 17 ఏప్రిల్ 2025 | పేజీలు : 4 | వెల : 3/-

# జపాన్‌లో సీఎం రేవంత్ పెట్టుబడుల వేట

- మారుబెనీతో వెయ్యి కోట్ల ఒప్పందం
- జపాన్‌కు చెందిన వ్యాపార దిగ్గజం మారుబెనీ కంపెనీ తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చింది
- హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో నెక్స్ట్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేసేందుకు మారుబెని కంపెనీ సంసిద్ధత



**అంకుశం ప్రత్యేక ప్రతినిధి హైదరాబాద్**

జపాన్ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం తొలి రోజునే కీలకమైన పెట్టుబడుల ఒప్పందాలు చేసుకుంది. జపాన్ కు చెందిన వ్యాపార దిగ్గజం మారుబెనీ కంపెనీ తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందు కొచ్చింది. హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో నెక్స్ట్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేసేందుకు మారుబేని కంపెనీ సంసిద్ధత వ్యక్తం చేసింది టోక్యోలో మారుబెనీ కంపెనీ ప్రతినిధులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో భేటీ అయ్యారు. ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలు, పెట్టుబడులపై ఇరువురు చర్చించారు. వెయ్యి కోట్ల ప్రారంభ పెట్టుబడితో మారుబెనీ కంపెనీ ప్రాజెక్టు చేపట్టనుంది. దశల వారీగా ఫ్యూచర్ సిటీలో 600 ఎకరాల్లో ప్రపంచ స్థాయి, నెక్స్ట్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్ ను అభివృద్ధి చేస్తామని తెలిపింది. ఇందుకు సంబంధించిన లెటర్ ఆఫ్ ఇంటెంట్ పై ముఖ్యమంత్రి సమక్షంలో ప్రభుత్వ అధికారులు, కంపెనీ ప్రతి నిధులు సంతకాలు చేశారు. సదరు ఇండస్ట్రియల్ పార్క్‌లో జపాన్ కంపెనీలతో పాటు ఇతర మల్టీ నేషనల్ కంపెనీలు హైదరాబాద్‌లో తమ తయారీ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు వీలుగా ఈ ఇండస్ట్రియల్ పార్క్ అభివృద్ధి చేస్తారు. తద్వారా రూ. 5,000 కోట్లకు పైగా పెట్టుబడును - మిగతా3లో




# తాగునీటి సమస్య రాకూడదు

- కలెక్టర్లను ఆదేశించిన సీఎస్ విజయానంద్
- రాష్ట్రంలో ఎక్కడా తాగునీటికి ఇబ్బంది లేకుండా అవసరమైన వేసవి కార్యాచరణ ప్రణాళికను పటిష్టంగా అమలు
- రాష్ట్రంలో వేసవి నీటి ఎద్దడి ఉండే అవకాశం ఉన్న 332 మండలాల్లోని 3వేల 438 ఆవాసాలను గుర్తించి 67.31 కోట్ల రూ.లతో వేసవి కార్యాచరణ
- అవసరమైన చోట్ల ప్రైవేట్ తాగునీటి వనరులను అద్దెప్రాతిపదిక తీసుకుని ప్రజల తాగునీటి అవసరాలను తీర్చాలి

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**

ప్రస్తుత వేసవిలో రాష్ట్రంలో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా అవసరమైన అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ జిల్లా కలక్టర్లను ఆదేశించారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుండి - మిగతా3లో




## కే2-18బీ గ్రహంపై జీవం ఆనవాళ్లు

- కనుగొన్న భారత సంతతి శాస్త్రవేత్త
- జీవానికి మూలమైన కణజాలం ఆ గ్రహంపై ఉన్నట్లు గుర్తించారు
- మన సౌర కుటుంబానికి ఆవల ఉన్న కే2-18బీ గ్రహంపై.. జీవం ఆనవాళ్లు ఉన్నట్లు అనుమానిస్తున్నారు. భూమి మీద చిన్న చిన్న జీవాలు ఉత్పత్తి చేసే కణాలకు చెందిన సిగ్నల్స్ ఆ గ్రహంపై గుర్తించినట్లు శాస్త్రవేత్తలు తమ స్టడీలో పేర్కొన్నారు.

# మా కూటమి ప్రభుత్వానికి సహకరించండి



- బియ్యం పంపిణీలో లోపాలుంటే 1967కు ఫిర్యాదు చేయండి
- దీపం-2 పథకానికి రూ.2,684 కోట్లు కేటాయింపు
- ఆయిల్ కంపెనీ ప్రతినిధుల సమావేశంలో మంత్రి నాదెండ్ల మనోహర్
- బ్యాంకర్స్ కు మంత్రి నాదెండ్ల మనోహర్ పిలుపు
- మంత్రి నాదెండ్ల అధ్యక్షత బ్యాంకర్స్ తో సమావేశం
- రేషన్ కోసం ప్రజలు ప్రతి నెలా ఎదురుచూస్తున్నారని వెల్లడి
- రేషన్ అవసరమైన ప్రజలకు, రైతులకు బ్యాంకర్లు అండగా ఉండాలని విజ్ఞప్తి

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**

పౌరసరఫరాల శాఖ పరిధిలో బియ్యం పంపిణీ, దీపం పథకం కింద ఉచిత సిలిండర్ డబ్బు, ధాన్యం కొనుగోళ్లలో మోసాలు తదితర వాటిపై ఏవైనా సమస్యలుంటే టోల్ ఫ్రీ నంబర్ 1967 కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదేండ్ల మనోహర్ సూచించారు. గురువారం ఆయన విజయవాడలోని సివిల్ సప్లై భవన్ లో ఆయిల్ కంపెనీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సూపర్ సిక్స్ హామీలో భాగంగా ప్రతి ఆడబిడ్డకు ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించాలన్న వాగ్దానాన్ని కూటమి ప్రభుత్వం నిజం చేస్తోందని తెలిపారు. మార్చి 31న బుక్ చేసుకున్న లబ్ధిదారులకు ఏప్రిల్ నెలలో సిలిండర్ డెలివరీ అయిన తరువాత సబ్సిడీ జమలో సాంకేతిక సమస్యలు తలెత్తిన విషయాన్ని ఆయిల్ కంపెనీలు మంత్రి దష్టికి తీసుకువచ్చాయి. దీనిపై మంత్రి సానుకూలంగా - మిగతా3లో



## చెప్పేవి గొప్ప మాటలు.. చేసేది మాత్రం శూన్యం

- 'రాష్ట్ర ప్రభుత్వ మాటలకు చేతలకు పొంతన లేదు
- పెట్టుబడులో రావాలంటే మేమే అని అంటారు.
- ప్రభుత్వ ఉద్దేశంలో పరిశ్రమలను ప్రోత్సాహించడం అంటే పొగపెట్టడమే
- కడపలో యాష్ కోసం కూటమి నేతల గొడవలు ప్రజలు చూశారు.
- మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ నేత బొత్స సత్యనారాయణ.

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి విశాఖ**

ఏపీ రాష్ట్రంలో ప్రభుత్వం ఉందో లేదో అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ నేత బొత్స సత్యనారాయణ. ప్రభుత్వ పెద్దలు చెప్పేవి గొప్ప మాటలని, చేసేది మాత్రం శూన్యమన్నారు బొత్స. 'రాష్ట్ర ప్రభుత్వ మాటలకు చేతలకు పొంతన లేదు. పెట్టుబడులో రావాలంటే మేమే అని అంటారు. ప్రభుత్వ ఉద్దేశంలో పరిశ్రమలను ప్రోత్సాహించడం అంటే పొగపెట్టడమే. కడపలో యాష్ కోసం కూటమి నేతల గొడవలు ప్రజలు చూశారు. ఇదొక్కటే కాదు.. కృష్ణపట్నం పోర్టు అవుట్ సోర్సింగ్ ఉద్యోగాల విషయంలో ఇదే జరిగింది. - మిగతా3లో




## మెహుల్ చోక్సీని భారత్‌కు తరలించేందుకు బెల్జియంతో సంప్రదింపులు జరుపుతున్నాం

- తమ అభ్యర్థన మేరకే అక్కడి పోలీసులు అరెస్టు చేశారు
- రూ.13,500 కోట్ల బ్యాంకు రుణం మోసం కేసును దర్యాప్తు సంస్థలు విచారణ జరుపుతున్నాయి
- చోక్సీ అప్పగింతపై విదేశాంగశాఖ చర్చలు జరిపింది
- బెల్జియంతో భారత్ సంప్రదింపులు జరుపుతున్నట్లు వెల్లడి
- విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్

## నడ్డా వారసుడి కోసం కసరత్తు

- జాతీయ అధ్యక్షుడి ఎన్నిక ముందు కీలక రాష్ట్రాల అధ్యక్షులను ప్రకటించాలి
- ఉత్తరప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్ సహా పలు రాష్ట్రాల రాష్ట్ర అధ్యక్షుల పేర్లను ప్రకటించనున్నారు.
- ఇప్పటికే అనేక రాష్ట్రాలకు అధ్యక్షులు ప్రకటించినప్పటికీ సగానికి పైగా రాష్ట్రాల అధ్యక్ష ఎన్నికలు పూర్తయితే తప్ప జాతీయ అధ్యక్షుడి ఎన్నిక సాధ్యం కాదు
- సామాజిక సమీకరణాలు, సీనియారిటీ సమర్థత, ఆర్ఎస్ఎస్ అండదండలు ఉండే నేతకు జాతీయ అధ్యక్షుడు అయ్యే అవకాశాలున్నాయి.



## వక్ఫ్ ఆస్తుల్లో ఎలాంటి మార్పు చేయొద్దు

- సుప్రీంకోర్టు మధ్యంతర ఉత్తర్వులు
- "వక్ఫ్ బోర్డులో నూతన నియామకాలు చేయొద్దు
- వక్ఫ్ కౌన్సిల్‌లో ముస్లిమేతరులను సభ్యులుగా నియమించొద్దు
- వక్ఫ్, వక్ఫ్ బై యూజర్ ఆస్తులను డీ నోటిఫై చేయొద్దు వక్ఫ్ ఆస్తులు, నియామకాలపై స్టేటస్ కో విధిస్తున్నాం
- పిటిషనర్లు లేవనెత్తిన అంశాలకు వారం రోజుల్లో సవివర రిప్లై దాఖలు చేయాలి.



# ఏపీకి గేమ్ ఛేంజర్‌గా టీసీఎస్

**విశాఖపట్టణం :** ఆంధ్రప్రదేశ్ ఐటీ రంగానికి శుభవార్తే! విశాఖపట్నంని టెక్ హబ్‌గా మార్చాలనే లక్ష్యంతో ఏపీ ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుంది. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) కి కేవలం 99 పైసలకే 21.16 ఎకరాల భూమిని కేటాయించడం, ఏప్రిల్ 15న కేబినెట్ సమావేశంలో ఈ ప్రతిపాదనను ఆమోదించడం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది.విశాఖపట్నం త్వరలో ఐటీ హబ్‌గా మారబోతుంది. దేశంలోనే అతిపెద్ద ఐటీ కంపెనీ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్)కు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేవలం 99 పైసలకే 21.16 ఎకరాల భూమిని కేటాయించడం ప్రస్తుతం సంచలనం రేపుతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకున్న ఈ నిర్ణయం విశాఖపట్నం ఐటీ రంగానికి గేమ్ ఛేంజర్‌గా మారుతుందా అనే చర్చలు మొదలయ్యాయి.ఇది నిజంగా ఆంధ్రప్రదేశ్ ఐటీ రంగానికి శుభవార్తే! విశాఖపట్నంని టెక్ హబ్‌గా మార్చాలనే లక్ష్యంతో ఏపీ ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుంది. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) కి కేవలం 99 పైసలకే 21.16 ఎకరాల భూమిని కేటాయించడం, ఏప్రిల్ 15న కేబినెట్ సమావేశంలో ఈ ప్రతిపాదనను ఆమోదించడం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. ఈ చర్యతో ఏపీ ఐటీ రంగంలో గేమ్ చేంజర్ అవుతుందా అనే చర్చలు మొదలయ్యాయివిశాఖపట్నంని ప్రధాన సాంకేతిక కేంద్రంగా మార్చేందుకు ఏపీ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఇందులో భాగంగానే టీసీఎస్ కు భూమిని కేటాయించింది. ఐటీ మంత్రి నారా లోకేష్ 2024 అక్టోబర్‌లో ముంబైలోని టాటా ప్రధాన కార్యాలయానికి వెళ్లినప్పుడు టీసీఎస్‌కి ఈ ప్రతిపాదనను మొదటగా వినిపించారు. తమ తదుపరి భారీ అభివృద్ధి కేంద్రం కోసం ఆంధ్రప్రదేశ్‌ను పరిగణించాలని టెక్ దిగ్గజాన్ని కోరారు.ఆ తర్వాత నెలల్లో, ఏపీ ప్రభుత్వం టీసీఎస్‌తో నిరంతరం చర్చలు జరిపింది. చివరికి సోమవారం జరిగిన కేబినెట్ సమావేశంలో ఈ ప్రతిపాదనకు ఆమోదం లభించింది. ఈ చర్య ద్వారా పరిశ్రమకు స్ట్రాంగ్ మెసేజ్ పంపాలని ప్రభుత్వం భావిస్తోంది. ఉన్నత స్థాయి సాంకేతిక పెట్టుబడులను ఆకర్షించడంలో ఆంధ్రప్రదేశ్ సిద్ధంగా ఉందని, పోటీతత్వంతో ఉందని చాటి చెప్పాలని చూస్తోంది. ఈ నిర్ణయం గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ టాటా మోటార్స్‌కు సనంద్‌లో 99 పైసలకు భూమిని కేటాయించిన పారిశ్రామిక




వ్యూహంతో పోల్చి చూస్తున్నారు. ఈ చర్య రాష్ట్ర ఆటోమోటివ్ రంగాన్ని ప్రోత్సహించిందని అందరూ అంటారు. ఇప్పుడు ఏపీ కూడా అదే బాటలో ఐటీ రంగాన్ని ప్రోత్సహించాలని చూస్తోంది"ఐటీ రంగానికి ఇది మా సనంద్ క్షణం" అని ప్రభుత్వ అధికారి అన్నారు. "ప్రతి టెక్ కంపెనీ మ్యాప్‌లో విశాఖపట్నం ఉండాలని మేము కోరుకుంటున్నాము" అని ఆయన చెప్పారు. విశాఖపట్నంలో కార్యకలాపాల స్థాయికి సంబంధించి టీసీఎస్ ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. కానీ, ఈ చర్యతో విశాఖ ఐటీ రంగంలో భారీ మార్పులు వస్తాయని అందరూ భావిస్తున్నారు. అప్పట్లో గుజరాత్‌లో నరేంద్ర మోదీ తీసుకున్న నిర్ణయం ఆటోమొబైల్ పరిశ్రమ వృద్ధికి దోహదపడింది. ఇప్పుడు చంద్రబాబు ప్రభుత్వం అదే తరహాలో ఐటీ రంగాన్ని ప్రోత్సహించడం విశాఖపట్నానికి ఎంతవరకు లాభిస్తుందో చూడాలి. టీసీఎస్ దాదాపు రూ. 1,370 కోట్లు పెట్టుబడి పెట్టనుంది, 10,000 మందికి ఉద్యోగాలు కల్పించనుంది. ఇది విశాఖపట్నం ఆర్థిక వ్యవస్థకు గణనీయమైన ప్రోత్సాహాన్ని అందిస్తుంది.విశాఖపట్నాన్ని ప్రధాన ఐటీ కేంద్రంగా మార్చాలనే ప్రభుత్వ సంకల్పం ఈ నిర్ణయంలో స్పష్టంగా కనిపిస్తోంది. ఇతర టెక్ కంపెనీలను ఆకర్షించడానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు ఫలిస్తాయా అనేది చూడాలి. రాబోయే ఐదేళ్లలో రాష్ట్రంలో 5 లక్షల ఐటీ ఉద్యోగాలు సృష్టించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇది యువతకు ఉపాధి అవకాశాలను పెంచుతుంది.99 పైసలకే భూమి కేటాయించడం ద్వారా పెట్టుబడులను ఆకర్షించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని సంకేతాలు పంపుతోంది. పరిశ్రమలకు అనుకూల విధానాలతో ఆంధ్రప్రదేశ్ పెట్టుబడులకు స్వర్గధామంగా మారుతుందా అనేది చూడాలి. తెలంగాణ ప్రభుత్వం సైబర్ టవర్స్ వంటి భారీ ప్రాజెక్టులతో ఐటీ రంగాన్ని ప్రోత్సహిస్తోంది. ఏపీ ప్రభుత్వం టీసీఎస్ కు భూమి కేటాయించడం ద్వారా తెలంగాణకు గట్టి పోటీ ఇవ్వడానికి ప్రయత్నిస్తుంది. ఈ నిర్ణయం విశాఖపట్నం ఐటీ రంగానికి గేమ్ ఛేంజర్ అవుతుందా అనేది కాలమే నిర్ణయిస్తుంది. అయితే, ప్రభుత్వం తీసుకున్న ఈ చర్యలు విశాఖపట్నం ఐటీ రంగానికి ఒక కొత్త దిశను చూపుతున్నాయి.

# ఆ నాలుగు జిల్లాలు.. మహర్దశ


**గుంటూరు :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది.. రాష్ట్రంలో మెగా సిటీ మాస్టర్ ప్లాన్ చేస్తోంది. భవిష్యత్తులో అమరావతి, గుంటూరు, విజయవాడ నగరాలతో పాటుగా మంగళగిరి, తాడేపల్లిని కలిపి మెగాసిటీగా సీఎం చంద్రబాబు మాస్టర్ ప్లాన్ రూపొందించినట్లుమంత్రి నారాయణ తెలిపారు. ఈ మెగాసిటీకి అమరావతిలో ఒక అంతర్జాతీయ విమానాశ్రయం అవసరం ఉందన్నారు.. అందుకే 5వేల ఎకరాలు అవసరం అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ భూమిని పరిశీలించాలని ఆదేశించారన్నారు. మంత్రి నారాయణ రాజధాని నిర్మాణ పనులకు కావాల్సిన గ్రావెల్ కోసం అమరావతి ప్రాంతంలోని అనంతవరంలోని కొండలను పరిశీలించారు.అమరావతకి రెండో దశలో భూమిని సేకరించాలా?.. భూమిని సమీకరించాలా అనే అంశంపై ఇంకా నిర్ణయం తీసుకోలేదన్నారు మంత్రి నారాయణ. భూమిని సేకరణ ద్వారా తీసుకుంటే రిజిస్ట్రేషన్ ధర కంటే రెండున్నర రెట్లు ఎక్కువ వస్తుందని.. అదే సమీకరణ ద్వారా అయితే రైతలకు ప్రయోజనం కలుగుతుందన్నారు. అందుకే రైతులు సమీకరణ కోరుకుంటున్నారని.. వారికి రోడ్లు, రైతులకు రిటర్నబుల్ ప్లాట్లకు లేఅవుట్లు వేసి, డ్రెయిన్లు కట్టాల్సి ఉంటుంది అన్నారు.ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు హైదరాబాద్‌లో విమానాశ్రయం నిర్మించినప్పుడు భారీగా భూములు తీసుకున్న సమయంలో కూడా విమర్శలు వచ్చాయని.. ఇప్పుడు హైదరాబాద్ బెస్ట్ ఎయిర్‌పోర్టుల్లో ఒకటిగా నిలిచిందన్నారు. చంద్రబాబు రాబోయే వందేళ్ల గురించి ఆలోచిస్తారని.. అందుకే అమరావతిలో



ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు, ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ సిటీ, దేశంలోనే అతిపెద్ద అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంని నిర్మించాలనే ఆలోచనలు ఉన్నారన్నారు. ఇలా అమరావతిలో ఒక్కొక్కటిగా మౌలిక సదుపాయాల్ని కల్పిస్తే ఆర్థిక కార్యాకలాపాలు అభివృద్ధి చెందుతాయన్నారు. నిరుద్యోగులకు ఉపాధి లభిస్తుందని.. అందుకే ఆ దిశగా పని చేస్తున్నామన్నారు.అమరావతి నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు ఎలాంటి అపోహలు అవసరం లేదన్నారు మంత్రి నారాయణ. మూడేళ్లలోనే మాస్టర్ ప్లాన్‌తో అమరావతి నిర్మాణాన్ని పూర్తి చేస్తామన్నారు. ఏడాదిలోపు అధికారుల కోసం నిర్మించిన ప్రభుత్వ భవనాలను పూర్తి చేస్తామన్నారు. అమరావతిలో సుమారు 360 కి.మీ. ట్రంక్ రోడ్లు ఏడాదిన్నరలో నిర్మిస్తామన్నారు. రైతుల రిటర్నబుల్ ప్లాట్ల లేఅవుట్లలోని రోడ్లు రెండున్నరేళ్లలో.. ఐకానిక్ టవర్లు మూడేళ్లలో నిర్మిస్తామని చెప్పారు.

# నెలకు మద్యం దందా 60 కోట్లపైనే

**నెల్లూరు :** మద్యం కుంభకోణంలో ప్రధానంగా వినిపిస్తున్న పేరు రాజ్ కసిరెడ్డి. ఈ మొత్తం ఎపిసోడ్లో ఆయనే కర్త,కర్మ,క్రియ. ఈ కుంభకోణంలో తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న రాజ్ కసిరెడ్డి కోసం ప్రత్యేక దర్యాప్తు బృందం ముమ్మరంగా వేటాడుతోంది. విచారణ కోసం పిలిచినా ఆయన లెక్క చేయలేదు. నోటీసులు ఇచ్చిన స్పందించలేదు. దీంతో ప్రత్యేక దర్యాప్తు బృందం అధికారులు ఆయన ఇల్లు, కార్యాలయాలు, సన్నిహితులు, స్నేహితుల ఇళ్లల్లో సోదాలు చేస్తున్నారు. సోమవారం హైదరాబాద్ చేరుకున్న 50 మంది ఏపీ పోలీసులు తెలంగాణ పోలీసులతో కలిసి తనిఖీలు చేపట్టారు. లిక్కర్ కింగ్ పిన్ గా ఉన్న రాజ్ కసిరెడ్డి అరెస్టు లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు.అయితే ఈ దర్యాప్తు బృందానికి నేతృత్వం వహిస్తున్నారు ఏఎస్పీ భూషణం . అయితే ఈ దర్యాప్తులో నమ్మలేని నిజాలు బయటకు వస్తున్నాయి. రాజ్ కసిరెడ్డి సినిమా వ్యాపారంలో పెట్టుబడులు పెట్టేందుకు బినామీ పేర్లతో ఈడి క్రియేషన్స్ అనే సంస్థను ఏర్పాటు చేసినట్లు గుర్తించారు. ఇప్పటికే పలు సినిమాల నిర్మాణంలో భాగస్వామిగా కూడా ఉన్నారని గుర్తించారు దర్యాప్తు బృందం అధికారులు. మరిన్ని కొత్త ప్రాజెక్టులు చేపట్టేందుకు ఒప్పందాలు చేసుకుంటున్న తరుణంలోనే మద్యం స్కాం బయటపడినట్లు తెలుస్తోంది. అదేవిధంగా రియల్ ఎస్టేట్, పవర్ ప్లాంట్స్ లోను వాటాలు పెట్టారని చెబుతున్నారు. కసిరెడ్డి కూతురు ఇషాని పేరుతో ఓన్నా సమస్తను సైతం నెలకొల్పారని పోలీసులు చెబుతున్నారు. హైదరాబాదులోని పలు కార్పొరేట్ ఆసుపత్రుల్లో కూడా వాటాలు పెట్టారని? బ్లాక్ మనీని వైట్ గా మార్చేశారని పోలీసులు గుర్తించినట్లు తెలుస్తోంది.వాస్తవానికి రాజ్ కసిరెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఐటీ సలహాదారుడు. ఆయనకు మద్యం కుంభకోణంతో సంబంధం ఎలా అన్నది ఇప్పుడు ప్రశ్న. పేరుకే ఐటి సలహాదారుడు కానీ.. ఆయన ఎక్కువగా మద్యం వ్యాపారాన్ని పర్యవేక్షించాలని ఫిర్యాదులు ఉన్నాయి. హైదరాబాద్ కేంద్రంగా మరోవైసీపీ నేతతో కలిసి ఆయన ఈ దందా నడిపినట్లు సమాచారం. ప్రభుత్వ మద్యం దుకాణాల్లో ఏ రోజు ఏ బ్రాండ్ అమ్మాలనేది రాజ్ కసిరెడ్డి డిసైడ్ చేసేవారని.. తమకు ముడుపులు ఇచ్చిన కంపెనీలకి ఆర్డర్లు ఇచ్చేవారని.. ఇందుకోసం కేసుకు 150. ఇలా ప్రతినెల కమిషన్ల రూపంలో 60 కోట్ల రూపాయలు వసూలు చేసేవారని పోలీస్ దర్యాప్తులో తేలినట్లు సమాచారం. వైసిపి పాలనలో నాలుగేళ్ల ఎనిమిది నెలల పాటు ఈ దందా కొనసాగిందని.. వేల కోట్ల రూపాయలు అక్రమంగా కూడేసారని రాజ్ కసిరెడ్డి పై ఆరోపణలు వినిపిస్తున్నాయి.ప్రస్తుతం రాజ్ కసిరెడ్డి కోసం ప్రత్యేక దర్యాప్తు బృందం హైదరాబాదులో జల్లెడ పడుతోంది. ఆయన అవినీతిపరుడు అంటూ పత్రికల్లో కథనాలు వచ్చిన రాజ్ కసిరెడ్డి ఎంతవరకు స్పందించలేదు. ప్రస్తుతం ఆయన హైదరాబాదులోనే ఉన్నట్లు ప్రచారం సాగుతోంది. కొద్దిరోజుల కిందట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ



మాజీ నేత విజయసాయిరెడ్డి మద్యం స్కాం విషయంలో సంచలన ఆరోపణలు చేశారు. రాజ్ కసిరెడ్డి సూత్రధారి అని తేల్చేశారు. ఇప్పుడు రాజ్ కసిరెడ్డి దందాలు ఒక్కొక్కటి బయటకు వెలుగులోకి వస్తుండడం గమనార్హం.

## మా కూటమి ప్రభుత్వానికి సహకరించండి

-మొదటిపేజీ తరువాయి

స్పందిస్తూ, అట్టి లబ్ధిదారుల ఖాతాల్లో సబ్సిడీని వెంటనే జమ చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే దీపం%-%2 పథకం పై ప్రజల్లో మరింత అవగాహన పెంచేలా విస్తత ప్రచారం చేయాలన్నారు. ఇప్పటి వరకు 99.22 లక్షల మంది లబ్ధిదారులు మొదటి ఉచిత సిలిండర్ ను ఉపయోగించారని మంత్రి వెల్లడించారు. దీపం%-%2 పథకానికి ప్రభుత్వం రూ.2,684 కోట్లు కేటాయించిన విషయం గుర్తుచేశారు. లబ్ధిదారులు సాధారణ పద్ధతిలో ముందుగా సిలిండర్ కు పూర్తి ధర చెల్లించి బుక్ చేయాలి. పట్టణాల్లో 24 గంటల్లో, గ్రామీణ ప్రాంతాల్లో 48 గంటల్లో డెలివరీ జరుగుతుంది. అనంతరం 48 గంటలలోపు చెల్లించిన మొత్తం లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాలోకి తిరిగి జమ అవుతుంది. ఒక సంవత్సరం లో 3 ఉచిత సిలిండర్లను నాలుగు నెలల వ్యవధిలో బుక్ చేసుకునే అవకాశం కల్పించారన్నారు. ఖరీఫ్ మాసంలో ఆరు లక్షల మంది రైతుల నుంచి 38 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేసినట్టు తెలిపారు. ధాన్యం కొనుగోలు జరిగిన 24 గంటల్లో రైతుల ఖాతాలో నగదు జమ కావడంతో వారు ఆనందంగా ఉన్నారన్నారు. అదేవిధంగా రేషన్ పక్కదారి పట్టకుండా రేషన్ మాఫియాపై ఉక్కు పాదం మోపడం జరిగిందని నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. నూతన సాంకేతిక విధానంతో కొత్త రేషన్ కార్డులు అందించబోతున్నామని తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ఉపయోగించి ప్రతి వేర్ హౌస్ గోడౌన్ వద్ద ఏఐ కెమెరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో పారదర్శక పాలన అందిస్తున్నామని, కాబట్టి బ్యాంకర్స్ వడ్డీ రేటు తగ్గించుకొని ప్రభుత్వం నిర్వహిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని కోరారు.
సమావేశంలో సివిల్ సప్లై కమిషనర్ సౌరభ్ గౌర్, ఎండి మనజీర్ జిలానీ, నాబార్డ్ జీఎం కె వి వి ప్రసాద్డ్, బ్యాంక్ ఆఫ్ ఇండియా డీజీఎం తుసర్ , యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏజీఎం హనుమంతరావు , ఇండియన్ బ్యాంక్ ఏజీఎం రామ్మూర్తి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ బరోడా, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, పంజాబ్ బ్యాంకు, యూకో బ్యాంక్, కెనరా బ్యాంక్ , ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, ఆప్కా ప్రతినిధులు ఉన్నారు

## తాగునీటి సమస్య రాకూడదు

-మొదటిపేజీ తరువాయి

తాగునీటి సరఫరాకు సంబంధించిన వేసవి కార్యాచరణ ప్రణాళిక,స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలపై జిల్లా కలక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా తాగునీటికి ఇబ్బంది లేకుండా అవసరమైన వేసవి కార్యాచరణ ప్రణాళికను పటిష్టంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో వేసవి నీటి ఎద్దడి ఉండే అవకాశం ఉన్న 332 మండలాల్లోని 3వేల 438 ఆవాసాలను గుర్తించి 67.31 కోట్ల రూ.లతో వేసవి కార్యాచరణ ప్రణాళిక అమలుకు చర్యలు తీసుకోవడం జరుగుతోందని పేర్కొన్నారు.రానున్న రోజుల్లో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో వేడి వాతావరణ పరిస్థితులు,వేడి గాలులు వీచే అవకాశం ఉందని కావున వేడి గాలుల పరిస్థితులను అధికమించేందుకు తగిన సంసిద్ధత ముందు జాగ్రత్త కార్యాచరణ ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలని కలక్టర్లకు సిఎస్ సూచించారు. కరువు ప్రభావిత మండలాల్లో ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేయడంతో పాటు అవసరమైన చోట్ల ప్రైవేట్ తాగునీటి వనరులను అద్దెప్రాతిపదిక తీసుకుని ప్రజల తాగునీటి అవసరాలను తీర్చాలని ఆదేశించారు.అంతేగాక తాత్కాలిక నీటి సరఫరా వ్యవస్థల పునరుద్ధరణ, మరమ్మత్తులు, తాగునీటి చెరువులను నీటితో నింపడం,చేతి పంపులకు మరమ్మత్తులు నిర్వహించడం ద్వారా తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు కషి చేయాలని ఆదేశించారు.రాష్ట్ర,జిల్లా స్థాయిలో ప్రత్యేక మానిటరింగ్ సెల్ లను ఏర్పాటు చేసి తాగునీటి సమస్యలపై ఫిర్యాదులను స్వీకరించి సకాలంలో వాటిపై స్పందించి తక్షణం పరిష్కరించాలని సిఎస్ ఆదేశించారు.అదే విధంగా తాగునీటికి సంబంధించి పబ్లిక్ గ్రీవియెన్స్ రిడ్రస్సల్ సిస్టమ్(పిజిఆర్ఎస్),వివిధ ప్రసార మాధ్యమాలు,కరువు మానిటరింగ్ సెల్,కాంటాక్ట్ సెంటర్ టోల్-ఫ్రీ నంబర్ -1902 ద్వారా వచ్చే ఫిర్యాదులపై తక్షణం స్పందించి వాటిని సకాలంలో పరిష్కరించాలని సిఎస్ ఆదేశించారు. ఈవీడియో సమావేశంలో జిఏడి ముఖ్య కార్యదర్శి ముఖేశ్ కుమార్ మీనా, ఎండి ఎపిఐఐసి,( టరిశ్రమల శాఖ డైరెక్టర్ అభిషిక్త్ కిషోర్,స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండి అనిల్ కుమార్ రెడ్డి పాల్గొనగా వర్చువల్ గా వివిధ జిల్లాల కలెక్టర్లు తదితర అధికారులు పాల్గొన్నారు.

## 'చెప్పేవి గొప్ప మాటలు.. చేసేది మాత్రం శూన్యం'

-మొదటిపేజీ తరువాయి



ఎచ్చెర్ల లిక్కర్ ఫ్యాక్టరీ వద్ద కూడా కూటమి నేతలు డబ్బులు వసూలు చేశారు. జిందాల్ పరిశ్రమపై కేసులు పెట్టి వేదిస్తే ఆ కంపెనీ గుజరాత్ కు వెళ్ళిపోయింది. పరిశ్రమలను ఇబ్బంది పెట్టిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. పరిస్థితి ఇలా ఉంటే పరిశ్రమలు ఎలా వస్తాయి. విద్యుత్ చార్జీలు పెంచి ఆ నెపాన్ని వైఎస్సార్ సీపీ నేతలపై నెడుతున్నారు. మిర్చి రైతులను ఆదుకుంటామని ప్రభుత్వం చెప్పింది. ఒక్క టన్ను మిర్చి అయినా ప్రభుత్వం కొన్నదా?, రాష్ట్రంలో ఏ రైతుకి ప్రభుత్వం గిట్టుబాటు ధర ఇస్తున్నారు..? , పొగాకు రైతులకు ఏమైనా మేలు చేశారా..? , ఒకవైపు పరిశ్రమలు ఇబ్బంది పడుతున్నాయి.. మరోవైపు కార్మికులు, రైతులు ఇబ్బంది పడుతున్నారు. ఉపాధి హామీ కూలీలకు డబ్బులు చెల్లించడం లేదు. ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్, దౌర్జన్యాలు చేస్తుంది. అధికారాన్ని అడ్డు పెట్టుకొని జులుం చేస్తుంది. ఈ ప్రభుత్వ అలసత్వం, నిర్వాకం వలన రాబోయే తరానికి ముప్పు వాటిల్లుతుంది. ఇంత అప్పు గతంలో ఎప్పుడూ లేదు.. ఉమ్మడి రాష్ట్రంలో కూడా ఇంత అప్పులు లేవు. ఏ శాఖలో కూడా జవాబుదారీ తనం లేదు.
ఏ మంత్రి అయినా నా శాఖలో ఇంత కచ్చితత్వం ఉందని ఎవరైనా చెప్పగలరా..? , కొత్త పెన్షన్లు రాష్ట్రంలో ఒక్కటి కూడా ఇవ్వలేదు. పేద పిల్లల చదువులకు ఫీజు రియంబర్స్ మెంట్ కూడా లేదు. విద్య, వైద్యం రాష్ట్రంలో లేవు. ఏ శాఖలో కూడా నిర్ధిష్టమైన విధానం లేదు. గోవాడ షుగర్ ఫ్యాక్టరీ పరిస్థితి ఈరోజుకి కూడా అలానే ఉంధి. ప్రభుత్వం అసలు ఆలోచన కూడా చెయ్యడం లేదు. సంవత్సరం సమయం ఇచ్చారు ఈ ప్రభుత్వానికి ఇంకేం కావాలి. ధీటుగా ఎదుర్కోవాలి అని చంద్రబాబు మంత్రులకు చెప్పారు. ఏముందని.. ఏం చేశారని ధీటుగా ఎదుర్కొంటారు. పరిశ్రమలను ఇబ్బంది పెడుతున్న వారిపై ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు. పెండింగ్ అర్జీ దారులకు ఎప్పుడు పెన్షన్ ఇస్తారు' అని బొత్స నిలదీశారు.

## ప్రతిపక్షాలకు లోకేష్.. మోడల్

-మొదటిపేజీ తరువాయి

ఓ పార్టీ భావి నాయకుడిగా గుర్తింపు తెచ్చుకునే పనిలో ఉన్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే లోకేష్ కు మైనస్ లు కంటే ప్లస్ లే ఎక్కువగా ఉంటున్నాయి.తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ కుమార్తె కవిత ఇప్పుడు నారా లోకేష్ ను ఫాలో అవుతున్నారు. ప్రస్తుతం అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో ఉంది కేసీఆర్ నేతృత్వంలోని బిఆర్ఎస్ పార్టీ. అందుకే ఇప్పుడు ఆ పార్టీని బలోపేతం చేయడానికి కుటుంబ సభ్యులంతా రంగంలోకి దిగారు. ఈ క్రమంలో కవిత ఇటీవల సంచలన ప్రకటనలు చేస్తున్నారు. పింక్ బుక్ రాసుకుంటున్నానని.. బిఆర్ఎస్ అధికారంలోకి వస్తే అందరి లెక్కలు తేల్చుతానని హెచ్చరిస్తున్నారు. తాను తన తండ్రి కెసిఆర్ మాదిరిగా మంచి దానిని కాదని.. తాను ఒక రౌడీ అని చెబుతున్నారు. అచ్చం 2024 ఎన్నికల కు ముందు నారా లోకేష్ చెప్పిన మాదిరిగానే కవిత కామెంట్స్ చేస్తున్నారు. తాజాగా కవిత చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. లోకేష్ కు కాపీ కొడుతున్నారు అని కామెంట్స్ వినిపిస్తున్నాయి.2019లో అధికారంలోకి వచ్చింది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ. అంతులేని విజయంతో ఆ పార్టీ టిడిపి అంతు చూడాలని భావించింది. కేసులతో భయపెట్టింది. అరెస్టులతో ఉక్కు పాదం మోపింది. ఆ సమయంలోనే నారా లోకేష్ పాదయాత్ర చేశారు. రెడ్ బుక్ అంటూ కొత్త ప్రకటన చేశారు. అన్ని ఆ బుక్ లో రాసుకుంటున్నానని.. తప్పకుండా దీనిపై చర్యలు ఉంటాయని చెప్పారు. చెప్పిన మాదిరిగానే ఇప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలను టార్గెట్ చేస్తున్నారు. తనదైన శైలిలో విరుచుకుపడుతున్నారు. గతంలో టిడిపి విషయంలో తప్పులు చేసిన ఏ వైసీపీ నేతను విడిచి పెట్టడం లేదు. ఇప్పుడు ప్రతిపక్షంలో ఉండే వారికి లోకేష్ ఆదర్శంగా నిలుస్తున్నారు. అందుకే కవిత తీవ్రస్థాయిలో లోకేష్ మాదిరిగా హెచ్చరికలు పంపారు. తెలంగాణ పొలిటికల్ సర్కిల్లో ఇదే చర్చ అవుతోంది.

# జాబ్ మేళా క్యాలెండర్-2025 ఆవిష్కరించిన ఎంపి కేశినేని, ఎమ్మెల్యే వసంత



**అంకుశం ప్రతినిధి విజయవాడ : ఏప్రిల్ 16:** ఎపి స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా ఎన్టీఆర్ జిల్లాలో నిర్వహించే జాబ్ మేళా ద్వారా నిరుద్యోగ యువతీ యువకులకు అవకాశాలను అందిపుచ్చుకుని ఉద్యోగం పొందడంతో పాటు మరొకరి ఉద్యోగ అవకాశం కల్పించే స్థాయికి యువత ఎదగాలని ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ఆకాంక్షించారు. గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో గురువారం రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (APSSDC), జిల్లా ఉపాధి కల్పన శాఖ, డి.ఆర్.డి.ఎ - సీడాప్ సంయుక్తంగా 2025 సంవత్సరానికి సంబంధించి NTR జిల్లాలో నిర్వహించనున్న జాబ్ మేళాల తేదీలు, నిర్వహించే ప్రదేశాల వివరాలతో రూపొందించిన క్యాలెండర్ ను ఎంపి కేశినేని శివనాథ్(చిన్ని), ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జాబ్ మేళాను విజయవాడ పార్లమెంటు నియోజకవర్గం లోని "నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకొవాలన్నారు. ఎన్టీఆర్ జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్, ఎన్.ఐ.ఆర్.డి ప్రొగ్రామ్ నోడల్ ఆఫీసర్ ఎ.ఎన్.వి.నాంచారరావు, డిస్ట్రిక్ ఎంప్లామెంట్ ఆఫీసర్ వై.ఎస్.బ్రహ్మం, ఎన్టీఆర్ జిల్లా స్కిల్ డెవలప్ మెంట్ ఆఫీసర్ (డి.ఎస్.డి.వో) ఎస్.శ్రీనివాసరావు, జిల్లా ఎ.డి.ఎస్.డి.వో దుర్గాప్రసాద్, సిడాప్ (SEEDAP) జె.డి.ఎమ్ (జాబ్స్ డిస్ట్రిక్ మేనేజర్) సుమలత పాల్గొన్నారు.

# మహిళల స్వయం ఉపాధికి కూటమి ప్రభుత్వం కృషి





**మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ ప్రారంభించిన మంత్రి సవితమ్మ**

**అంకుశం న్యూస్ పెనుకొండ ఏప్రిల్ 16:** మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించి వారిలో ఆర్థిక పరిపుష్టి కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సవితమ్మ తెలిపారు. మహిళల్లో ఆత్మ గౌరవం,ఆర్థిక స్వావలంబన సాధించే లక్ష్యంతో ఉచిత కుట్టు మిషన్ శిక్షణా కార్యక్రమాలు కూటమి ప్రభుత్వం నిర్వహించడం జరుగుతోందని పెనుకొండ పట్టణములో వివేకానంద జూనియర్ కళాశాల లో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాలను మంత్రి సవితమ్మ గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశం లో మంత్రి సవితమ్మ మాట్లాడుతూ మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా బీసీ కార్పొరేషన్ ద్వారా ఉచిత కుట్టు మిషన్ శిక్షణా కేంద్రాలను ప్రారంభించి మహిళలలో నైపుణ్యాభివృద్ధిని పెంచే దిశగా కృషి చేస్తుందన్నారు. మహిళలకు 3 నెలలపాటు కుట్టు మిషన్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. కుట్టు మిషన్ నేర్చుకునే మహిళలు ప్రతిరోజు క్రమం తప్పకుండా హాజరై నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు., కనీసం 75 శాతం హాజరు కలిగిన మహిళలకు శిక్షణ చివరి రోజున కుట్టు మిషన్ ఉచితంగా ఇవ్వడంతోపాటు రాష్ట్ర ప్రభుత్వం నుంచి సర్టిఫికెట్ జారీ చేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుత సమాజంలో మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారన్నారు.ప్రభుత్వం మహిళలకు అధిక ప్రాధాన్యతనిస్తూ సంక్షేమ పథకాలను మహిళల పేరు మీదనేఅందించడం జరుగుతున్నదన్నారు. నేడు పురుషులకు ధీటుగా మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని, ఇలా ప్రతి మహిళ వివిధ రంగాలలో తమకంటూ ఒక ప్రత్యేకమైన స్థానాన్ని ఏర్పరచుకొని ముందుకు వెళ్లాలన్నాలని మంత్రి సవితమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు...

## మిర్చి రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి- రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ చైర్మెన్ కామన




**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్:** రాష్ట్రంలో మిర్చి రైతు పరిస్థితి దయనీయంగా వుందని ఏపీ రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఛైర్మెన్ కామన ప్రభాకరరావు పేర్కొన్నారు. మండపేట కాంగ్రెస్ పార్టీ కార్యలయం లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విధానం వల్ల రైతులు నష్టపోతున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా మిర్చి రైతు నడ్డి విరిచారని మండి పడ్డారు.కనీస మద్దతు ధర లేక పోగా అసలు పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదని పేర్కొన్నారు. ముఖ్యం గా గుంటూరు మిర్చి యార్డు లో రైతులు విపరీతమైన ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారన్నారు. అక్కడి రైతులు ఆందోళన చేస్తే ముఖ్య మంత్రి చంద్రబాబు వారిని పిలిచి మద్దతు ధర కు కొనేలా ఆదేశాలు ఇచ్చారన్నారు. రెండు నెలలు అవుతోందని దీనిపై ఇప్పటికీ ఎలాంటి చర్యలు లేవని విమర్శించారు. మార్కెట్ ఇంటర్ వెన్షన్ స్కీమ్ కింద కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు క్వింటాల్ కు రూ 11,781 కు కొనుగోలు చేయాల్సి వుందన్నారు. వాస్తవానికి ఇప్పటికీ ఈ ధరకు మార్కెట్ శాఖ ద్వారా కొనుగోలు చేసే పరిస్థితి లేదన్నారు. కిలో కూడా కొనలేదని ఆరోపించారు. కాగా రైతుల వద్ద దళారులు రు ఆరువేల నుండి రు తొమ్మిది వేలకు కొంటున్నారని తెలిపారు.దీంతో సగానికి సగం రైతు నష్ట పోతున్నడని అవేదన వ్యక్తం చేశారు. మిర్చి రైతు కు కనీసం మద్దతు ధర రావడం లేదని పేర్కొన్నారు. మిర్చి కొనాల్సిన అధికారుల జాడ లేదన్నారు. ఇటీవల రైతులు పెద్ద ఎత్తున ఆందోళన చేసిన ప్రభుత్వం స్పందించడం లేదని పేర్కొన్నారు. గుంటూరు మిర్చి యార్డు కు సచివాలయం అతి దగ్గర గా వున్న కనీసం పట్టించుకోక పోవడం ఈ కూటమి ప్రభుత్వం కు రైతులపై వున్న ప్రేమ అర్థమవుతుందని ఎద్దేవా చేసారు.రైతులని తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మద్దతు ధర కు వెంటనే కొననాలని లేని పక్షంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో రైతు పక్షాన పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.

# ప్రభుత్వ పథకాల ప్రగతి సాధనలో వందశాతం లక్ష్యాలను పూర్తి చేయాలి




**సోలార్ ప్రాజెక్టుల భూసేకరణను వేగంగా పూర్తి చేయాలి**

**జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్**

**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి, ఏప్రిల్ 17:** ప్రభుత్వ పథకాల ప్రగతి సాధనలో వందశాతం లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం విజయవాడ ఏపీ సచివాలయంలోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఉచిత ఇసుక సరఫరా, సోలార్ ప్రాజెక్టులకు భూసేకరణ, సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల ఫిల్లింగ్ యాక్షన్ ప్లాన్, త్రాగునీటి సరఫరా, సానుకూల ప్రజా అవగాహన, ఎంఎస్ఎమ్ఈల సర్వే మరియు నియోజకవర్గాలలో ఎంఎస్ఎమ్ఈ పార్కు ల ఏర్పాటు, స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. స్థానిక శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి కలెక్టరేట్ లో ఉన్న వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి పాల్గొన్న జిల్లా కలెక్టర్ టి యస్ చేతన్, ఎస్పీ వి.రత్న, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. వీసీ అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో ఈనెల 19న మూడవ శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలన్నారు. ఈ మాసం లో "ఎలక్ట్రానిక్ వ్యర్థాల రీసైక్లింగ్"(ఈ వేస్ట్ రీసైక్లింగ్) అంశంతో పారిశుద్ధ కార్యక్రమాలను నిర్వహించాలని ప్రభుత్వం సూచించిందని చెప్పారు. జిల్లా అంతట పరిశుభ్రత కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలని, తడి పొడి చెత్తలపై ప్రజల్లో అవగాహన పెంచాలని సూచించారు. ఈ వేస్ట్ ఎక్కువగా పట్టణ ప్రాంతాల్లో ఉంటుందని... దాని పునర్వినియోగంపై ప్రజల్లో అవగాహన చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. పీఎం కుసుమ్ కార్యక్రమం ద్వారా జిల్లాలో సోలార్ ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. వేసవిలో జిల్లాలో ఎక్కడ కూడా త్రాగు నీటి ఎద్దడి తలెత్తకుండా అధికారులు ముందస్తుగా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇందుకు తగిన కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొని ఆ మేరకు చర్యలు తీసుకోవాలని సూచించారు. వేసవిలో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను వనరుల ద్వారా పూర్తిగా నింపుకోవాలని సూచించారు. నీటి రవాణా అవసరమైన ప్రాంతాలలో ఏదైనా సమస్య వస్తే వెంటనే స్పందించి పరిష్కార చర్యలు తీసుకోవాలన్నారు. పశువులకు నీటి తొట్టెల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని చెప్పారు ఈ సమావేశంలో సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పరిటాల శ్రీ రామ్ ని కలిసిన నూతన మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీ మతి అంబటి అరుణశ్రీ దంపతులు



**అంకుశం న్యూస్ ధర్మవరం ఏప్రిల్ 17:** ధర్మవరం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి పరిటాల శ్రీ రామ్ ని మర్యాద పూర్వకముగా కలిసామని ధర్మవరం నూతన మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీ మతి అంబటి అరుణ శ్రీ దంపతులు తెలియజేసారు.ఈ సందర్భంగా నూతన మార్కెట్ యార్డు చైర్మన్ కు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

## రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న 16వ ఆర్థిక సంఘం ఛైర్మన్ డా. అరవింద్ పనగారియా మరియు సభ్యులకు ఘన స్వాగతం





**అంకుశం న్యూస్ తిరుపతి ఏప్రిల్ 17:** తిరుపతి జిల్లా రెండు రోజుల పర్యటన నిమిత్తం 16 వ ఆర్థిక సంఘం ఛైర్మన్ డా. అరవింద్ పనగారియా సభ్యులు అన్నే జార్జ్ మాథ్యూ, డా. మనోజ్ పాండా తదితర సభ్యులతో కూడిన బృందానికి రేణిగుంట విమానాశ్రయం నందు ఘన స్వాగతం లభించింది. ఛైర్మన్ అరవింద్ పనగారియ మరియు సభ్యులకు తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్, సంయుక్త కలెక్టర్ శుభం బన్సల్, తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీమతి ఎన్. మౌర్య, ఆర్డీవో శ్రీకాళహస్తి భాను ప్రకాష్ రెడ్డి తదితరులు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు. ఏపీ ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ 16వ ఆర్థిక కమిషన్ బృందంతో పాటు ఉన్నారు. అలాగే ప్రిన్సిపాల్ సెక్రటరీ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ సురేష్ కుమార్, జె. నివాస్ అడిషనల్ సెక్రటరీ ఫైనాన్స్ వారు కూడా బృందంతో ఉన్నారు. ఈ నేపథ్యంలో సంబంధిత లైజన్ అధికారులు వారికి కేటాయించబడిన సభ్యులు, డెలిగేట్స్ ను రిసీవ్ చేసుకున్నారు.

## జర్నలిస్టుల క్రికెట్ పోటీల కప్ ను ఆవిష్కరించిన సీఎం

**- 18, 19, 20 తేదీల్లో క్రికెట్ పోటీలు**



**(అంకుశం, అమరావతి, ఏప్రిల్ 17):** అమరావతి మీడియా ప్రతినిధులు నిర్వహించే క్రికెట్ టోర్నీ కప్ ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆవిష్కరించారు. ఈనెల 18, 19, 20 తేదీల్లో అమరావతి జర్నలిస్టు క్రికెట్ లీగ్ పేరుతో క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నారు. ఇబ్రహీంపట్నం మండలం మూలపాడులోని ఏసీఏ క్రికెట్ స్టేడియంలో ఈ పోటీలు జరుగనున్నాయి. మీడియాలో వివిధ విభాగాలకు చెందిన మొత్తం 10 జట్లు టోర్నీలో పాల్గొంటున్నాయి. మూడు రోజులు పాటు జరిగే పోటీలకు అన్ని ఏర్పాట్లు ఇప్పటికే నిర్వాహకులు పూర్తి చేశారు.

## దళితులపై వైసీపీది కపట నాటకం మాత్రమే

**రాప్తాడు నియోజకవర్గ టీడీపీ ఎస్సీ సెల్ నాయకుల ప్రకటన**

**ఎస్సీ వర్గీకరణకు కేబినెట్ ఆమోదంపై హర్షం**

**ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపిన నాయకులు**



**అంకుశం న్యూస్ అనంతపురం ఏప్రిల్ 17:** దళితుల అభ్యున్నతి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమన్నది మరోసారి నిరూపితమైందని రాప్తాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ నాయకులు అన్నారు. అనంతపురంలోని పరిటాల సునీతమ్మ గారి కార్యాలయంలో వారు ఇవాళ మీడియాతో మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు కేబినెట్ ఆమోదంపై హర్షం వ్యక్తం చేశారు. దళితులు ఎన్నో ఏళ్లుగా కన్న కల సాకరమవుతోందన్నారు. దీని కోసం గత 30ఏళ్లుగా పోరాడుతూనే ఉన్నామన్నారు. 2000వ సంవత్సరంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఎస్సీ వర్గీకరణ చేశారని గుర్తు చేశారు. అయితే కొందరు వ్యక్తులు సుప్రీంకోర్టుకు వెళ్లడం వల్ల అది ఆచరణ సాధ్యం కాలేదన్నారు. కానీ ఈరోజు 24 ఏళ్ల తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోనే ఎస్సీ వర్గీకరణ జరగడం సంతోషంగా ఉందన్నారు. ఇప్పుడు ఆర్డినెన్స్ కు కేబినెట్ ఆమోదం లభించడం పట్ల యావత్ మాదిగలంతా సంతోషంగా ఉన్నారన్నారు. ఎస్సీ ఉపవర్గీకరణ కింద గ్రూప్-1లో 12 ఉపకులాలకు 1శాతం, గ్రూపు-2లో 18 ఉపకులాలకు 6.5 శాతం, గ్రూపు-3లో 29 ఉపకులాలకు 7.5 శాతం రిజర్వేషన్లు అమలయ్యేలా ఆమోదం తెలపడం సంతోషంగా ఉందన్నారు. అన్ని జిల్లాల్లో ఈ ఆర్డినెన్స్ అమల్లోకి వస్తుందని.. దీని వలన ఇప్పటి వరకు నష్టపోయిన ఎంతో మందికి న్యాయం జరుగుతుందన్నారు. అలాగే త్వరలో విడుదల చేయనున్న డీఎస్సీ నోటిఫికేషన్ తోనే విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు సమానంగా అందేలా చూస్తామని చెప్పడం.. ముఖ్యమంత్రి చంద్రబాబుకు దళితుల పట్ల ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తోందన్నారు. అందుకే దళితులంతా ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎప్పటికీ రుణపడి ఉంటామని వారు స్పష్టం చేశారు. ఇన్ని రోజులు వైసీపీ దళితుల పేరు చెప్పి రాజకీయాలు చేసింది కానీ మా జాతికి చేసిన న్యాయం ఏమీ లేదన్నారు. పైగా మా ఓట్లతో గెలిచి మాకే అన్యాయం చేశారన్నారు. దళిత జాతి మొత్తం ఇక నుంచి టీడీపీ వెంటే ఉంటుందన్నారు. ఈ సమావేశంలో లక్ష్మన్న, ఆనంద్, దస్తగిరి, కుమార స్వామి, ముత్యాలు, వెంకటప్ప, రామకృష్ణ, భైరవ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి అభివృద్ధికి లక్ష కోట్లు

- రాయలసీమ ప్రాంత అభివృద్ధి పైన ద్రుష్టి పెట్టండి.
- ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులారా నోరు మెదపండి.
- ముఖ్యమంత్రి కి, డా. పోతుల నాగరాజు విజ్ఞప్తి.

**అంకుశం న్యూస్ అనంతపురం ఏప్రిల్ 17:** కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత అభివృద్ధి కి సంబందించిన చర్చ అంత అమరావతి కేంద్రం గానే జరుగుతుంది. అంటే కూటమి ప్రభుత్వం ఏర్పాటు కోసం ఉత్తర ఆంధ్ర ప్రజలు, రాయలసీమ ప్రజలు ఓటు వేయలేదా అనే అనుమానం కలుగుతుంది. ఎందుకంటె ప్రతి ప్రాజెక్టు అమరావతి లోనే ఏర్పాటు చేయాలనే ముఖ్యమంత్రి గారి ఆలోచన తప్పు అనేది తెలియదా. ఇలాంటి పరిస్థితి వల్ల తెలంగాణ ఉద్యమం, రాష్ట్రము ఏర్పాటు జరిగింది అనేది కొంచెం అయినా అనుభవం ఉన్న నాయకునిగా ఆలోచన చేయాలనీ విజ్ఞప్తి. ఇప్పటికే లక్షల కోట్ల విలువ చేసే పనులకు అనుమతి ఇవ్వడం జరిగింది.అమరావతి రాజధాని పేరుతో లక్షల కోట్ల విలువ చేసే అనేక ప్రాజెక్టులు వాటి పరి పాలనా అనుమతులు, ఆర్టిక పరమైన అనుమతులు ఇవ్వడం జరిగింది. కానీ దేశం లోనే అత్యంత విలువైన వనరులు ఉన్న రాయలసీమ అభివృద్ధి కి నోచుకోవడం లేదు. కేవలం రాజకీయ కక్ష సాధింపు కోసమే రాయలసీమ ఉపయోగ పడుతుంది కానీ కనీస వసతులకు కూడా రాయలసీమ ప్రజలు నోచుకోవడం లేదు. రాయలసీమ ప్రజలకు తాగడానికి మంచి నీళ్లు కూడా అందని గ్రామాలు వందల సంఖ్య లో ఉన్నాయి. ఇక సాగునీటి పరిస్థితి చాలా అద్వానంగా ఉంది. ఇప్పటికి ఈ ప్రాంత భూములకు నీటిని అందించే ప్రాజెక్టు లకు నికర జలాలు లేవు, నాణ్యమైన వైద్యం అందించే ఎయిమ్స్ లాంటి వైద్య సంస్థలు లేవు, వెనుక బడిన ప్రాంత లోని ప్రజల బిడ్డ లకు నాణ్యమైన విద్య ను అందించే విద్యా సంస్థలు లేవు, గతంలో ఎంతో వైభవం ఉన్న యూనివర్సిటీ లను నాశనం చేశారు ప్రయివేట్ కార్పొరేట్ సంస్థ ల చేతిలో విద్యా వ్యాపారం నడుస్తుంది పాలకులు ఏమి చేయలేదు. ఇలా పాలకుల శాపాలకు రాయలసీమ బలి అవుతుంది. అందుకే ముఖ్యమంత్రి రిజర్వేషన్ల పరిరక్షణ సమితి, వ్యవస్థాపకులు పోతుల నాగరాజు విజ్ఞప్తి ఏమి అంటే వెనుక బడిన రాయలసీమ అభివృద్ధికి విభజన చట్టంలో పొందు పరచిన అంశాలు అమలు చేయండి, వాటితో పాటు ఈ ప్రాంత ప్రజల సాగునీటి, తాగునీటి అవసరాల కోసం 400 TMC ల నికర జలాలను కేటాయించి, జిల్లాల వారీగా పరిశ్రమలు ఏర్పాటు, రాయలసీమ జిల్లా లలో ఆధునిక వైద్య సేవల కోసం ఎయిమ్స్ లాంటి సూపర్ స్పెషలాటి ఆసుపత్రు లను నెలకొల్పాలని, ఉన్నత విద్యా కోసం విశ్వ



విద్యాలయాలలో ఖాళీ గా ఉన్న టీచింగ్ పోస్ట్ లను భర్తీ చేయాలని, వ్యవసాయ రంగం అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికలను జిల్లాల వారిగా అమలు చేయాలని, రాయలసీమ విధాల ఆదుకోవాలని పోతుల నాగరాజు డిమాండ్ చేశారు

## అనంతపురం - బెంగళూరు

# రైలుకు భారత రైల్వే శాఖ ఆమోదం


: నెరవేరిన అనంతపురం ప్రజల చిరకాల కోరిక

: అనంతపురం రైల్వే స్టేషన్ నుండి (బయలుదేరే ) ప్రారంభమయ్యే మొట్ట మొదటి రైలు

: రైల్వే శాఖకు, రైల్వే అధికారులకు, కేంద్ర సహాయ మంత్రికి ధన్యవాదాలు

ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

**అంకుశం న్యూస్అనంతపురం, ఏప్రిల్ 17:** అనంతపురం జిల్లా సామాన్య ప్రజల అనేక సంవత్సరాల కోరికకు భారత రైల్వే శాఖ స్పందించింది. శ్రీ సత్యసాయి ప్రశాంతి నిలయం నుంచి బెంగళూరుకు నడుస్తున్న మెము ( MEMU) రైలును అనంతపురం వరకు పొడిగిస్తూ కేంద్ర రైల్వే బోర్డు 2025 ఏప్రిల్ 15 న అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సుస్థిర నిర్ణయం అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ నిరంతర కృషితో, పట్టు, నిబద్ధతతో సాధ్యమైంది. ప్రజల ప్రయాణ అవసరాలను దృష్టిలో పెట్టుకొని, పార్లమెంట్ సమావేశాల్లో డిమాండ్ చేసి అనేకసార్లు దక్షిణ మధ్య రైల్వే (SCR) మరియు దక్షిణ పశ్చిమ రైల్వే (SWR) జనరల్ మేనేజర్లను కలిసి, పుట్టపర్తి – బెంగళూరు రైలును అనంతపురం వరకు పొడిగించాల్సిన అవసరాన్ని వివరించారు. ఈ విషయాన్ని పరిష్కరించేందుకు కేంద్ర రైల్వే సహాయ మంత్రి వీరన్న సోమన్నని వ్యక్తిగతంగా కలుసుకొని, ఆయన్ను ఈ అంశంలో జోక్యం చేసుకుని పుట్టపర్తి – బెంగుళూరు రైలు ను అనంతపురం వరకు పొడిగించాలని కోరారు. వారి సహకారంతో, రెండు రైల్వే జోన్‌లను ఒప్పించి, ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న అనంతపురం ప్రజలకు రైలు సౌకర్యాన్ని పూర్తిగా అందజేయగలిగారు. ఈ పొడిగింపు వల్ల ఇకపై




అనంతపురం నుంచి బెంగళూరు వెళ్లేందుకు సులభంగా ప్రయాణించవచ్చు. ఇది సామాన్య ప్రయాణికుల మాత్రమే కాకుండా విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపార వర్గాలకు ఎంతో ఉపశమనం కలిగించనుంది. ఇప్పటి వరకు ఉన్న స్టాపేజ్ తో పాటు సోమేశ్వర, విధురాస్వర్థం, కొత్త చెరువు, బాసంపల్లె, చిగిచెర్ల, జంగాలపల్లె, ప్రసన్నాయనపల్లి స్టేషన్లు లో కూడా ఈ రైలు స్టాపింగ్ సదుపాయం ఇస్తూ ఈ పొడిగింపు ప్రయాణ మార్గంలో కలపబడ్డాయి. ఈ రైలు పొడిగింపు అనంతపురం జిల్లాకు ఆర్థిక, సామాజిక ప్రగతికి ఊతమిచ్చే నిర్ణయం కావడమే కాకుండా, రవాణా అభివృద్ధిలో ఒక మైలురాయిగా నిలవనుంది. ఈ సందర్భంగా అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ భారత ప్రభుత్వ రైల్వే శాఖకు, రైల్వే అధికారులకు, కేంద్ర సహాయ మంత్రికి ధన్యవాదాలు తెలియజేస్తూ – అతి త్వరలోనే కేంద్ర రైల్వే మంత్రి గారి చేతుల మీదుగా ఈ సేవ త్వరలోనే అమలులోకి రానుందని తెలిపారు. ఈ రైలు అనంతపురం స్టేషన్ నుండి మధ్యాహ్నం 2.10 గంటలకు బయలుదేరి సాయంత్రం 7 గంటలకు బెంగళూరు స్టేషన్ చేరుకుంటుంది.

## ఎస్సీ, ఎస్టీ, వెనుకబడిన వర్గాల వారి

# గ్రీవెన్స్ కు వచ్చిన అర్జీలు పరిష్కరించాలి

అధికారులు అందరూ ఎస్సీ, ఎస్టీ గ్రీవెన్స్ కు తప్పకుండా హాజరు కావాలి

: జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,





**అంకుశం న్యూస్ అనంతపురం, ఏప్రిల్ 17:**అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో గురువారం సాంఘిక మరియు గిరిజన సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో షెడ్యూల్ కులాలు మరియు షెడ్యూలు తెగల వర్గాల వారి నుండి ఫిర్యాదుల సేకరణకు నిర్వహించిన ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జగదీష్, డిఆర్ఓ ఏ.మలోల, అడిషనల్ ఎస్పీ డివి రమణమూర్తి, డిప్యూటీ కలెక్టర్ రామ్మోహన్, ఆర్డీవో కేశవ నాయుడు, వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, సోషల్ వెల్ఫేర్ డి డి రాధిక, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. బాబు జగ్జీవన్ రామ్ జయంతి రామ్ జయంతి సందర్భంగా ప్రత్యేకంగా ఎస్సీ, ఎస్టీ, వెనుకబడిన వర్గాల వారి గ్రీవెన్స్ ను ఏర్పాటు చేయాలని కొంతమంది సంఘ నాయకులు, ప్రజా ప్రతినిధులు కోరడం జరిగిందని, దానిని దృష్టిలో ఉంచుకొని ఈరోజు ఏర్పాటు చేయడం జరిగిందని, గత ఆగస్టు మాసంలో నిర్వహించిన ఎస్సీ, ఎస్టీ, వెనుకబడిన వర్గాల వారి గ్రీవెన్స్ వచ్చిన అర్జీలు పరిష్కరించబడ్డాయని, ఈరోజు నిర్వహించిన కార్యక్రమంలో ప్రజల నుంచి 238 అర్జీలను స్వీకరించడం జరిగిందన్నారు. ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించే రోజున ప్రతి ఒక్క జిల్లా అధికారి తప్పకుండా హాజరు కావాల్సిందిగా ఆదేశించారు. అంతేకాకుండా మీ వద్దకు వచ్చిన అర్జీలు ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం త్వరగా పరిష్కరించే విధంగా ఉండాలన్నారు. వీరే కాకుండా మహిళలు వికలాంగులు, గిరిజనులు మీ దగ్గరికి వచ్చే అర్జీదారు చాలా దూరం నుండి చాలా ఇబ్బందులు పడి మీ వద్దకు వస్తే వారు చెప్పే విషయాన్ని ఓపికతో విని పరిష్కార మార్గాన్ని చూపాలన్నారు. జిల్లా అధికారి వద్దకు వెళ్లిన సమస్య పరిష్కారం అవుతుందని అర్జీదారునికి భరోసా కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు తిప్పేనాయక్, మల్లికార్జున, డిపిఓ నాగరాజు నాయుడు, జడ్పి సిఈఓ రామచంద్ర రెడ్డి, సర్వే ఏడి రూప్ల నాయక్, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, ఏపీఎంఐపి పిడి రఘునాథరెడ్డి, ఎల్డిఎం నర్సింగరావు, డిటిడబ్ల్యువో రామాంజనేయులు, డీఆర్డీఏ పిడి ఈశ్వరయ్య, డిఈఓ ప్రసాద్ బాబు, డిటిసి వీర్రాజు, ఆర్టీసీ ఆర్ఎం సుమంత్, జిల్లా సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, వికలాంగుల సంక్షేమ శాఖ ఎడి వినోద్, జిల్లా సైనిక్ సంక్షేమ శాఖ అధికారి పి.తిమ్మప్ప, డ్వామా పిడి సలిం భాష, ఏపీ ఎస్పీడీసీఎల్ ఎస్సీ శేషాద్రి శేఖర్, డిఎం సివిల్ సప్లై అధికారి రమేష్ రెడ్డి, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ రామసుబ్బారెడ్డి, డిఐపిఆర్ఓ గురుస్వామి శెట్టి, ఎస్డిఎస్పిడి నాగమణి, జిల్లా రిజిస్టర్ భార్గవ్, జిల్లా ఉపాధి కల్పన అధికారి కల్యాణి, స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాప్ రెడ్డి, కలెక్టరేట్ ఏవో అలెగ్జాండర్, పిజిఆర్ఎస్ తహసీల్దార్ వాణిశ్రీ, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్వర్యంలోవృద్ధాశ్రమం లో అన్నదానం

**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్:** పందలపాక గ్రామానికి చెందిన కుక్కల ప్రవీణ్ (పౌలు) జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు సహకారంతో రైజింగ్ హ్యాండ్స్ ఫర్ హోప్ స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్వర్యంలో అనపర్తి లో ఉన్న శ్రీ తేతలి రామిరెడ్డి మంగయ్యమ్మ మహిళా వృద్ధాశ్రమం లో ఉన్న వృద్దలకు 50 కేజీల బియ్యం, కూరగాయలు , నిత్యవసర సరుకులు పౌష్టికాహారం పంపిణీ చేయడం మరియు సాయంత్రం బోజనాలు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్ర్యమంలో తేతలి నారాయణ రెడ్డి గారు , డాక్టర్ నల్లమిల్లి ఆది రెడ్డి , మరియు వారి కుటుంబ సభ్యులు కుక్కల నాగేశ్వర రావు , కుక్కల రాణి , పోతురాజు వెంకటేష్ , ఎన్.అజయ్ , ఎన్.సునీత , నక్క వినయ్ సాగర్ , కుక్కల ప్రసన్న , కాకర ఐశ్వర్య , కాకర బుజ్జి , కిల్లడి హర్షిత, ఎన్.సహస్ర, ఎన్.నితీష్ రామ్ తదితరులు పాలుగున్నారు .




## శిల్పారామంలో నూతనంగా బ్యాటరీ కార్ ప్రారంభించిన ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్

: ఫెడల్ బోటింగ్, మినరల్ వాటర్ ప్లాంట్, టాయిలెట్స్, కొత్త బోరుకు ఎమ్మెల్యే ఆదేశాలు





**అంకుశం న్యూస్ అనంతపురం, ఏప్రిల్ 17 :** అనంతపురం నగర శివారులోని శిల్పారామంలో కొత్త హంగులు సంతరించుకుంటున్నాయి. తాజాగా గురువారం శిల్పారామంలో బ్యాటరీ కార్ ను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే అందులో ప్రయాణిస్తూ పార్కు మొత్తం తిరిగారు. శిల్పారామం మొత్తం చూసేందుకు ప్రజల సౌకర్యవంతంగా ఉండేలా, చిన్న పిల్లలకు వినోదం కోసం, అలాగే మ్యారేజ్ ఫోటోషూట్ కు వచ్చే వారికి ఈ బ్యాటరీ కారు ఉపయోగపడనుంది. ఈ సందర్భంగా శిల్పారామంలో ఉన్న సమస్యల్ని ఎమ్మెల్యే సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. మినరల్ వాటర్ ప్లాంట్ మరమ్మత్తు, కొత్త బోర్ ను ఏర్పాటు చేయడానికి ఆదేశాలిచ్చారు. అలాగే కొత్త టాయిలెట్ బ్లాక్ నిర్మాణానికి, శిల్పారామం పార్క్ లో మరిన్ని అభివృధి పనులకు ప్రభుత్వానికి సిఫార్సు చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. శిల్పారామంలో నెల వ్యవధిలో పెడల్ బోటింగ్ యాక్టివిటీ ప్రారంభించాలని ఆదేశించారు. పర్యాటకులకు ఆకర్షించే విధంగా ఇక్కడ ఏర్పాట్లు ఉండాలన్నారు. ఇక్కడికి వచ్చే ప్రతి ఒక్కరికి ఆహ్లాదాన్ని, ఒ?క ప్రత్యేక అనుభూతి ఉండేలా చూడాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు. శిల్పారామం ఏవో శివ ప్రసాద్, స్థానిక టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బిక్కవోలు మండలంలో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్:** బిక్కవోలు మండలం అరికరేవులలో 34.46 లక్షల రూపాయలతో నిర్మించిన 6 సీసీ రోడ్లు,బిక్కవోలు మండలం అరికరేవులలో 40 లక్షల రూపాయలతో నిర్మించిన గ్రామ సచివాలయంను ప్రారంభించిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఈ కార్యక్రమంలో బిక్కవోలు మండల అరికరేవుల గ్రామ కూటమి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## వక్ఫ్ చట్టాన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో వైసిపి పిటిషన్ పై ముస్లీం సంఘాల హర్షం



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్:** వక్ఫ్ చట్టాన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో వైసిపి పిటిషన్ దాఖలు చేయడం పై మండపేట ముస్లిం మైనారిటీ వైసీపీ కన్వీనర్ షేక్ గౌస్ మొహిద్దీన్ హర్షం వ్యక్తం చేశారు. వైఎస్ఆర్సీపీ ముస్లింల పట్ల చూపుతున్న ప్రేమాభిమానాలు వెలకట్టలేనివని పేర్కొన్నారు. వక్ఫ్ సవరణ చట్టాన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో మైనార్టీలకు వ్యతిరేకంగా కేంద్రం ఈ చట్టాన్ని రూపొందించడంతో పిటిషన్ దాఖలు చేసిందని పేర్కొన్నారు. పార్లమెంట్లో కూడా ఈ బిల్లును వ్యతిరేకించి మైనార్టీ సమాజానికి జగన్ అండగా ఉన్నారని తెలిపారు. కేంద్రంలో కీలక పాత్ర పోషిస్తున్న ఈ కూటమి ప్రతినిధులు మద్దతుగా ఉంటూ వక్ఫ్ బిల్లు ఆమోదం తెలపడం బాధాకరమన్నారు. వైసిపి అధికారంలో లేకపోయినప్పటికీ అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ముస్లింల పట్ల చూపుతున్న కక్షపూరిత చర్యలను అడ్డుకొని ముస్లిం మైనార్టీలకు అండగా ఉంటున్నారని తెలిపారు. ఎన్నికలకు ముందు చంద్రబాబు నాయుడు ముస్లింలకు సపోర్టుగా ఉంటానని ఇచ్చిన హామీ ఎక్కడ నిలబెట్టుకున్నారని ప్రశ్నించారు. వక్ఫ్ బిల్లు ద్వారా ముస్లింల మనోభావాలు దెబ్బతింటాయని తెలిసి కూడా ద్వంద వైఖరిని ప్రదర్శించడం చూస్తుంటే ముస్లిం మైనార్టీలకు ఏవిధంగా అన్యాయం చేస్తున్నారో తేటతెల్లమ వుతుందన్నారు. వైయస్ఆర్ ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్ ను కొనసాగిస్తూ 2019-24 మధ్య కాలంలో వైసిపి ప్రభుత్వం నామినేటెడ్ పదవులలో 350 మందికి పైగా ముస్లిం మైనార్టీలకు రాష్ట్ర చరిత్రలో రాజకీయ సాధికారత కల్పించిన ఘనత దక్కిందన్నారు. మండపేట మార్కెట్ వ్యవసాయ కమిటీ ఏర్పాటు అయినప్పటి నుంచి ప్రతి కమిటీలో ముస్లింలకు ప్రాధాన్యతను ఇవ్వడం జరిగిందని ప్రస్తుత కూటమి పాలనలో మండపేట వ్యవసాయ కమిటీలో ముస్లింలకు ప్రాధాన్యతను ఇవ్వకపోవడం ఆశ్చర్యానికి గురి చేసిందన్నారు. సుప్రీం కోర్టులో ముస్లింలకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు.